నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ల మధ్య వుండవలసిన సంబంధబాంధవ్యాలు

నా వ్యాస పరంపర ఇప్పటికీ అక్షరమైనాయనే వుద్దేశ్యంతో 'డిస్ట్రిబ్యూషన్' గురించి ఒక వ్యాసం మాత్రం వ్రాసి ఇక వీటిని సరిపుచ్చుదామనుకున్నాను. కాని 30-9-62 (ఆదివారం) విశాలాంధ్ర సంచికలో శ్రీ ఈడ్పుగంటి సురేంద్రనాథ్ గారి వ్యాసం చదివిన తర్వాత - కేవలం నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ల మధ్య వుండాల్సిన సంబంధ బాంధవ్యాల వరకే పరిమితమై వారి వ్యాసం వ్రాయాలనే తలంపు కలిగింది.

"చాల సందర్భాలలో నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్ల డబ్బుతో జూదమాడుతారు." "నిర్మాతలు పెద్దపెద్ద తారల చేర్పులతో అడ్వర్టైజ్‌మెంట్లు యిచ్చి డిస్ట్రిబ్యూటర్లను వుచ్చులో పడేస్తున్నారు." ".....డిస్ట్రిబ్యూటర్ల డబ్బుతో నిర్మాతలు యీ జూదంలో పాల్గొనదలుచుకున్నట్లున్నది." డిస్ట్రిబ్యూటర్ యెడల నిర్మాత వైఖరిని యీ మూడు వాక్యాలలో శ్రీసురేంద్రనాథ్ గారు తమ రంగుకళ్లద్దాలతో సంక్షిప్తీకరించారు.

ఇందుమూలంగా "డిస్ట్రిబ్యూటర్ల పరిస్థితి ముందు మాస్తే గొయ్యి, వెనుక మాస్తేనుయ్యి అన్నట్లుగా తయారయింది" అని కూడా తేల్చివేశారు. డిస్ట్రిబ్యూటర్లు అనుభవించాల్సివస్తున్న యీ దుస్థితికి "... మహాత్మ్యం నాటికీ డిస్ట్రిబ్యూటర్లు నిర్మాతలవెంట ఎందుకు పరుగెత్తుతారు?" అని కూడా ప్రశ్నించుకొని నిర్మాతలెట్లా సరియైన ఆర్థిక స్థోమత లేకుండా నిర్మాణానికి పూనుకుంటారో అలాగే డిస్ట్రిబ్యూటర్లలోకూడా చాలమందికి సరియైన ఆర్థిక స్థోమత వుండదు" అని ఆ ప్రశ్నకు పొంతన తుదరని సమాధానం చెప్పుకొన్నారు! తిరిగి "వాళ్ళలో వాళ్ళు పోటీపడి నిర్మాతలవెంట ఏవేవో ప్రభేదాలు పెట్టుకొని వెకుకూ వుంటారు" అని తృప్తిపడ్డారు.

వీరివ్యాసంపరిశీలించితే పీరోజు డిస్ట్రిబ్యూటర్ అనిగాని, లేదా డిస్ట్రిబ్యూషన్ రంగంలో పనిచేస్తున్నవారుగాని అర్థం చేసుకోవచ్చును. పరిశ్రమ యెడల, నిర్మాత డిస్ట్రిబ్యూటర్లమధ్య వున్నటువంటి సంబంధాల పరిణామం యెలా వికసిస్తున్నదో శ్రీసురేంద్రనాథ్ గారు పరవలోకిస్తే మన ఫీలింపరిశ్రమ ఎందుకింత అధోగతి పాలవుతున్నదో అర్థం చేసుకోగలం.

సినిమా "డిక్షనరీ" పుటలుత్రిప్పితే నిర్మాత అంటే "పెట్టుబడిపెట్టి అన్ని సాంకేతికశాఖలపై ఆధిపత్యం కలిగి వుండి, చిత్రాన్ని నిర్మించే వ్యక్తి" అని అర్థం. 'డిస్ట్రిబ్యూటర్' అంటే "నిర్మాత నిర్మించిన చిత్రాన్ని కమీషన్ పద్ధతిపై విడుదలచేసి, ఎగ్జిబిటర్ - నిర్మాతల మధ్య పనిచేసే ఒక దళారీ" అని అర్థం. ఈ నిర్వచనాలను దృష్టిలో వుంచుకొని మనం ఫీలింపరిణామ చరిత్రను సింహావలోకనం చేస్తే-ఎవరి హద్దులలో వారు పని చేయకుండా ఒకరి బాధ్యతల్లో మరొకరు తలదూరటం, ఒకరి బాధ్యతలను మరొకరి తలపై రుద్దడం లేదా వీళ్ళిరించడం ఎక్కడ(?) ఎవరివల్ల(?) ఎందుకు(?) జరిగిందో సరిపోలించాల్సిన శాస్త్రీయ దృక్పథం త్రోసి రాజని శ్రీ సురేంద్రనాథ్ గారు అర్థంలేని ఆవేదనను వెలుగక్కారని తెలుస్తుంది. ఈ చారిత్రిక దృష్టి మనవారిలో నశించే ఇన్ని అనర్థాలకు దారితీస్తున్నది.

ఫీలింపరిశ్రమలో 'నిర్మాత' అనే వ్యక్తి దేవ్వపకమునుపు 'తారల' నే పాయరంగంలో రూపుదాల్చకమునుపు చిత్రపరిశ్రమలో ఒక నిర్దిష్టమైన హద్దులతో ఎవరికి బాధ్యతలు ఏమిటో స్పష్టంగా లేవు. అప్పట్లో డిస్ట్రిబ్యూటర్లుగా వున్నవారే చిత్ర నిర్మాతలుగా కూడా వుండేవారు. ఆతర్వాత ఫీలింపరిశ్రమపరిధులు పెంచుకుంటూ సుదీర్ఘమయ్యేసరికి నిర్మాత అనే వ్యక్తి ఒక నిర్దిష్టమైన వ్యక్తిత్వంతో ముద్దులలోనికి రాగానే పరిశ్రమ పరిణత రూపాన్ని సంతరించుకొన్నది. చిత్ర నిర్మాణం లాభపాటి చేయని గుర్తింపబడి 'నిర్మాత' అనే వ్యక్తిరూపం పుంజుకోగానే - చిత్రరంగంలోని కృంగారం-విలాసాలకు వెర్రివాళ్ళయి సాంకేతిక పరిజ్ఞానం లేకుండా - ఆర్థిక పరిపుష్టిలేకుండా అసంఖ్యాకంగా నిర్మాతలుగా రంగంలోనికి వచ్చినవారికి, డిస్ట్రిబ్యూటర్ల అండ లేకుండావుండివుంటే - పరిశ్రమ స్థితిగతులు మరొకవిధంగా వుండేవి.

డిస్ట్రిబ్యూటర్లు వహించిన పాత్ర, అనాటి రోజుల్లో పరిశ్రమ విస్తరించుకు నేందుకు తోడ్పడిందేమో గాని - నేటికిమాత్రం అప్రతిష్ఠాకరంగా తయారయింది. అప్పటి వరకు నిర్మాతలుగా కూడా పూర్తి బాధ్యతలు వహిస్తున్న కొందరు డిస్ట్రిబ్యూటర్లు నూతనంగా నిర్మాతలుగా ముందుకు వచ్చే వారి నెతిపైకి బాధ్యతలను త్రోసివేసి చేతులు కడుక్కున్నారు. అదికూడా పూర్తి బాధ్యతలను వారి పైకి నెట్టి వేశారు. వెనుకనేను డిక్షనరీలోని అర్థం చెప్పిన ప్రకారం డిస్ట్రిబ్యూషన్ వరకే పరిమితమై వుంటే-పరిశ్రమ నింపాదిగా వెంపొందినా-యీ అనర్థకాలు మాత్రం సంభవించేవి కావు. అలాగా కాకుండా ఆ నాడు పరిశ్రమలో వుండిన పోటీ మూలకంగా 'ఎవు ముందా' 'నేను ముందా' అని నూతన నిర్మాతలకు చిత్రంమహాత్మ్యం నాటినుండీ ఆర్థిక సహాయంచేసే పాత ఆచారం అమలులోకి తెచ్చుకున్నారు. వాస్తవమిలా వుండగా శ్రీసురేంద్రనాథ్ గారు నిర్మాతలను ఏవేవో పదజాలంతో నిందించడం - ఆత్మహత్యా సదృశమే అవుతుంది. ఇది ప్రథమ దశ:

రెండవదశ: డిస్ట్రిబ్యూటర్లు — నిర్మాతలవద్ద మిగులుబడుకున్న (ఆర్థిక సహాయంద్వారా అజమాయిషీ) అధికారం మూలకంగా సంభవించిన వైపరీత్యాలు బోలెలు పొన్నలూరి వారి 'వైకబలం' చిత్రాన్ని నవయుగ వారెందుకువిడుదలచేయాల్సివచ్చిందో? అప్పటివరకు వారి చిత్రాలను విడుదల చేసిన పూర్ణా పిక్చర్స్ వారికుండుకు వదులుకోవాల్సి వచ్చిందో పరిశీలనలోని వాస్తవం తీవ్రంగా ఆలోచిస్తే నిర్మాతపై డిస్ట్రిబ్యూటర్ల అజమాయిషీ అర్థంచేసుకోగలం. చిత్రనిర్మాణ దశలో తామూడా పెట్టుబడి పెడుతున్నామనే భావంతో డిస్ట్రిబ్యూటర్లు నిర్మాణదశలో ద్వంద్వ అధికారం రూపొందించేందుకు తలపడ్డం మూలకంగా జనించే వైకల్యాలను కూడా మనం ఆలోచించాలి. కాబట్టే పై విషయాన్ని నేను పేర్కొనాల్సి వచ్చింది. అంటే పూర్ణా పిక్చర్స్‌వారి సబలోత్పన్నిగాని - శ్రీ వసంత కుమార్ రెడ్డి విధానం సర్వసదనిగాని నాభావం కాదు - వాటితప్పొప్పులతో నాకుపని లేదు. నిర్మాత శ్రీ వసంత కుమార్ రెడ్డి బాధ్యతల్లోనికి డిస్ట్రిబ్యూటర్ తల దూర్చడం మాత్రమే మేమనకు కావలసింది. అందుకే నా విమర్శన. అది ఎవరి విషయంలో నైనాసరే - ఎవరు ప్రవర్తించినా - నిస్సందేహ తప్పుడు. ఇందు ద్వారా అమలులోనికి వచ్చే విధానం తర్వాత పరిశ్రమకు కలుగచేసే హానిని మాత్రం గుర్తించాల్సి వస్తుంది. నిర్మాతపై డిస్ట్రిబ్యూటర్లకున్న అజమాయిషీ మూలకంగా యీ పాటికి ఎన్నో అవాంతరాలు సంభవించాయి! పరిశ్రమలో గూపుస్పర్థం ఏర్పడింది. ఫలానా బ్యానర్లో, నటీనటులని బుక్ చేస్తేనే మేము చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తామని ధీమాతో చెప్పే డిస్ట్రిబ్యూటర్లు మనకు దాపురించారు.

మన తెలుగుచిత్రాలు సగటున మూడున్నర, నాలుగు లక్షరూపాయల లోపుగానే పెట్టుబడికిగ్రి వెలువడుతున్నాయి! ఇందులో నిర్మాతకు యితో అధికంగా డిస్ట్రిబ్యూటర్ ఆర్థిక సహాయం చేసినా, రెండులక్షలకు మించివుండదు. కొన్ని సందర్భాలలో కొందరి విషయంలో లక్షరూపాయల వరకే డిస్ట్రిబ్యూటరు పెట్టుబడి వుంటుంది. ఈ పరిస్థితులలో చిత్రం విడుదలయిన తర్వాతే చిత్రం యొక్క ఘోరంగా దెబ్బతిన్నా, డిస్ట్రిబ్యూటర్ పెట్టిన పెట్టుబడిపైనా ఆదాయం చేయకపోతే. ఏ డిస్ట్రిబ్యూటర్‌గాని తాను పెచ్చించిన పెట్టుబడి పూర్తిగా రాబట్టుకోనిదే నిర్మాతకు కనీసం లెక్కలుకూడా చూపడు. డిస్ట్రిబ్యూటర్ తాను పెట్టిన పెట్టుబడిని జమ చేసుకొని 'ఫస్ట్‌రన్' లోనిర్మాతకుపుత్తచేతులు చూపిన సంఘటనలున్నాయ్. నిర్మాత తదుపరి చిత్రానికికూడా పెట్టుబడి పెట్టే డిస్ట్రిబ్యూటర్లను గురించి ఇప్పుడు నేను మాట్లాడటంలేదు.

తెలుగు చిత్ర పరిశ్రమను పరికిలిస్తే, డిస్ట్రిబ్యూటర్ల ఆగడాలకు గురి అయి నష్టపోతున్న గుడ్డలేసుకపోయిన నిర్మాతలున్నారుగాని, డిస్ట్రిబ్యూటర్లు లేరు. ఈ విషయం సూక్ష్మాతి సూక్ష్మంగా తెలుసుకోవాలంటే ప్రొడక్షన్ సంస్థలు జనించినట్లు తామర తెంపరిగా డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఆవిర్భవించడం లేదు. ప్రొడక్షన్ సంస్థలు అంతరించేట్టు డిస్ట్రిబ్యూషన్ సంస్థలు అంతరించడంలేదు.

చిత్రం విడుదలయి కాస్తో, కూస్తో సంపాదిస్తున్నా లెక్కలు చెప్పకి, నానా తప్పులు పెట్టే డిస్ట్రిబ్యూటర్లు ఆ చిత్రంద్వారా నిర్మాతకు చెందాల్సిన పైకాన్ని మరొక చిత్రంమీద పెట్టి వ్యాపారం చేసిన సంఘటనలున్నాయ్! మద్రాసునుంచి ఫీలింభాక్సులను, విజయవాడ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసులకు తరలించిన తర్వాతే కేవలం నిర్మాత అసహాయుడైపోతాడు. తెలుగు పరిశ్రమను క్షుణ్ణంగా పరిశీలిస్తే - నిర్మాణంగా సంవత్సరాల తరబడి ఆగిన చిత్రాలు రెండు మూడుకు మించవు. వాస్తవమలా వుండగా "అడ్రసు అగుపించకుండా పోయే నిర్మాతల్ని గురించి శ్రీ సురేంద్రనాథ్ గారు వ్యాఖ్యానంచేసే నాకు ఆశ్చర్యంగా వుంది. అడ్రసు అగుపించకుండాపోయిన నిర్మాతల్ని పేర్కొనగలరా? చిత్రం విడుదలయిన తర్వాత నష్టమైనా - లాభమైనా వాటి అడ్రసు చూపని డిస్ట్రిబ్యూటర్లు మాత్రం వున్నారు.

ఈనాడు డిస్ట్రిబ్యూటర్లు కేవలం 15% కమీషన్‌తో డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నారని శ్రీ సురేంద్రనాథ్ గారన్నారు. శ్రీ సురేంద్రనాథ్ గారు ఎందుకలా చెప్పసాహసించారో అని ఆశ్చర్యంగా వుంది. లేదా యీనాటి నైతికతలు వారికి తెలియక ఆ మాట అన్నారనియైనా అవకతవకచేసుకోవాలి!

ఈనాడు మద్రాసులో నిర్మాతలతో కొద్దిపాటి పరిచయం కల్గిన ఏ పత్రికా విమర్శకుడికైనా - తాను నిర్మించిన చిత్రంలో మార్వాడీలకుగానీయండి - లేదా పెట్టుబడి పెట్టే డిస్ట్రిబ్యూటర్లకు కానీయండి ఎంత శాతం కమీషన్ యిస్తున్నాడో బాగా తెలుసు! ఒక్కో సందర్భములో 40 శాతం వరకు యీ కమీషన్ పోతూవుంది. శ్రీ సురేంద్రనాథ్ గారే చెప్పిన ఇంకో దుర్దృష్టకరమైన విషయమేమంటే ప్రదర్శనలవలన వచ్చే రూపాయలలో నిర్మాతకు చెందేది 21 నయా పైసలు మాత్రమే" అనే ఒక కఠోరమైన సత్యాన్ని బహిర్గతం చేశారు. అంతే చాలు!

ప్రసూనా పిక్చర్సువారి 'మమకారం'లో శివాజీగణేశన్, సావిత్రి.

'ఈడూ - జోడూ'

నిర్మాత, దర్శకుడు శ్రీ కె. బి. తిలక్, అనుసమీపిత్రు పతాకంక్రింద నిర్మిస్తున్న 'ఈడూ - జోడూ' చిత్రం పూర్తికావచ్చింది. త్వరలో పూర్ణా పిక్చర్సువారా విడుదల కానున్నది. కథ, సంభాషణలు: పినిశెట్టి; పాటలు: ఆరుద్ర; సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు; జమున, జగ్గయ్య, గుమ్మడి, చలం, రమణారెడ్డి, చదలవాడ, కె. వి. ఎస్. శర్మ, రామలింగయ్య, సూర్యకాంతం, మాలతి, హేమలత, నూతన నటి మణిమాల నటించారు.

అలంకార్ చిత్రవారి "బాత్-ఏక్-రాత్‌కి"

దేవానంద్ - వహీదారహమాన్, జానీవాకర్ నటించిన యీ చిత్రానికి ఎస్. డి. బర్మన్ సంగీతాన్నికూర్చారు. శంకర్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని - విజయవాడలోని, శ్రీ విజయటాకీస్, శేషమహల్ లలోను విశాఖపట్నం పూర్ణా థియేటర్ లోను యీ నెలలో వాణి ఫిల్మ్సువారు విడుదల చేస్తున్నారు.

'జ్యోతిశ్రీ'

లైమ్‌లైట్సువారి "మెహందీ లగీ మేరీహాథ్" లో నందా, శిశకపూర్.

యువతమమతల మధురగీతిక "మెహందీ లగీ మేరీ హాథ్"

(నా చేతులకు గోరింటాకు పూశాడు)

ఆ యువతీ యువకులు ఒక మధురసన్నివేశం మూలంగా సన్నిహితమయ్యారు. అదే వారి ప్రణయగీతికకు పల్లవి అయింది. రాగరంజితమైన వారి హృదయాలు మంజుల గీతిముల నాలపించాయి. ఉభయులు వివాహానికి కట్టుపడ్డారు. కాని తాను (లౌకిక పరిభాషలో) "పతిత" కూతురనని ఆయువతి తెలుసుకొంది. పేమోన్మత్తులు కలిగి సంసారాన్ని కుటుంబానికి చెందిన ఆ యువకుడు, అతని తల్లి కూడా ఎంత నచ్చజెప్పినా ఆ యువతి వివాహాన్ని అంగీకరించలేదు. తనమూలంగా ఆయువకుని కుటుంబానికి మచ్చ తేవటం తన కిష్టంలేదని ఖండితంగా చెప్పింది. ఆ తదనంతరం తాను "పతిత కూతురు కానని తెలిసినప్పుడు వివాహాన్ని అంగీకరించింది.

ఈ విధంగా అన్ని పాత్రలను - ముఖ్యంగా నాయికను - ఉదాత్తవంతం చేశారు. పాత్రలకు లేనిపోని ఔదార్యాన్ని అంటగట్టడంగాని, ఈ గుణంప్రస్ఫుటం కావటానికి కొన్ని "విలన్" పాత్రలనో, "పెమోవిలన్" పాత్రలనో కానీ సృష్టించలేదు. అతి సహజంగా కథను నడిపించారు. ఆ యువకుడు తన్ను మనస్ఫూర్తిగా ఆరాధిస్తున్నా, అతని తల్లి రమ్ము కోడలుగా చేసుకోవాలని ముచ్చటపడుతున్నా, తన "ఇన్ ఫీరియారిటీ" (తక్కువ దానినన్న మనోభావన) సరికాదని తేలునంతవరకు వివాహాన్ని నిరాకరించింది. ఆ రీతిగా "నిజప్రేమ", "నిస్వార్థత్యాగం", అని మామూలుగా ప్రజలు కొనియాడేట్టుగాక, ఆ మాటలకు నిజమైన అర్థాన్ని ఆచరించి చూపిన ఆ యువతి పాత్రను, దాన్ని పోషించిన నేర్పును ప్రశంసించకుండా వుండలేము. అయితే అసలు ఆ 'ఇన్‌ఫీరియారిటీ' సరైనదా కాదా అనేది తేలేవిషయం. అప్రస్తుతం.

ఆంధ్రలో శ్రీ సాయిబాబా ఫిలింసువారు విడుదల చేసిన యీ చిత్రాన్ని ఈ నెల 11 న విజయవాడ శేషమహల్‌లో ప్రతికా ప్రతినిధులకు ప్రివ్యూయిచ్చారు.

దీపక్ (శశికపూర్) రాయ్ బహదూర్ దినా నాథ్ కుమారుడు. గొప్ప సంపన్న కుటుంబీకుడు. తమ ఇంట జరిగిన ఒక వివాహ సందర్భంగా దీపక్ ఆడపిల్లలకు గోరింటాకు పెడతాడు. ఆ సంధర్భంలో రజని (నందా) అనే ఆ మ్యాయికకూ పెట్టాడు. ఆరంభంలోనే వారి హృదయాలు రాగరంజితమయ్యాయి.

దీపక్ బొంబాయిలో కార్.ఎం.టి.గా పని చేస్తున్నాడు. రజని కూడా అక్కడే మరో కళాశాలలో చదువుతూంది. కేవలం వారి స్నేహం గాఢమయింది. ఇద్దరూ ముచ్చటావలసంతలో కొట్టుకుపోతూన్నారు. చిన్నకారు ప్రమాదంలో కాలిపై బెబ్బతగులుగా దీపక్ చేసిన సహాయాలు వారి స్నేహ భావనను ప్రగాఢం చేసింది.

కాని, తల్లి అనుమతికొరకు గ్రామం వెళ్ళిన రజని, తాను పతిత కూతురునని తెలుసుకొంటుంది. తన మూలంగా సంప్రదాయ బద్ధంగా చేసే ప్రతిష్ఠలుగల అ కుటుంబానికి మచ్చరావటానికి ఆమె మనసు అంగీకరించలేదు. దీపక్‌కు ఈ విషయం చెప్పింది.

కాని దీపక్ ఆ మె అనుకొన్నట్టు "మచ్చ"ను ఆమోదించలేదు. దీపక్ తల్లికూడా రజనికి ఎంతో సహకరించాలని కాని రజని అంగీకరించలేదు.

విద్యాభ్యాసంలో దీపక్‌కు పరధ్యాస ఎక్కువయింది. రజని దీపక్‌ల పరస్పరాను రాగాలను మొదటినుండి మాస్తూ, పెళ్ళి చేసుకొమ్మని కూడా ప్రోత్సహించిన ఆస్పత్రి సూపరింటెండెంటు డా॥ మెహతా (అశోక్ కుమార్)కు ఈ పరిణామం కొంతవిచారం కలిగించింది.

పైగ్ క్యాంపుకు వెళ్ళిన దీపక్ ఆరోగ్యసూత్రాలను ఉపేక్షించాడంభలితంగా అతనికి పేగు పోకుతుంది. డా॥ మెహతా రజని ఇంటికి వెళ్ళాడు. ఆశ్చర్యం! రజని తల్లి ఎవరో కాదు!! రజని వారిద్దరి ప్రణయ ఫలం!!

రజని ఆనంద పారవశ్యంతో క్యాంపుకు వెళ్ళి దీపక్‌తో వివాహాన్ని అంగీకరించింది. ఇంకేముంది. మనం కూడా "తథాస్తు" అంటాం.

కథలో చాల ప్రధానమైన పాత్ర రజని. ఆ పాత్రపై కథకుడు, దర్శకుడు బాగా కేంద్రీకరించారు. రజనిగా నందా నటన చాలా బాగుంది.

"ధర్మపుత్రి"లో ఇటీవలే పైకివచ్చిన శశికపూర్ కూడా నందా ప్రక్కన నాయకుడుగా పరవాలేదనిపించాడు.

నాయకి నాయకుల మధురగీతాలాపనల దృశ్యాలు, బోట్ డోలలో వాటిని చిత్రించిన తీరు, కల్యాణ్‌జీ, ఆనంద్‌జీల నేతృత్వంలో లత, ముఖేష్, సుహాన్, కల్యాణపూర్ లకంఠములతోండి వచ్చిన సంగీత ప్రవంతి హాయి గొల్పుతుంది.

మొత్తం మీద ఎంత మధురంగా వుందో యువలో కానికి యీ చిత్రం అంత మధురంగా వుంటుంది. అదే సమయంలో "ప్రేమ" "త్యాగం"గా ఎలా మారుతుందో యువ దర్శకుడు సురజ్ ప్రకాశ్ చక్కగా వివరించినా వివరించాడు. అదే అరని చెప్పు.

రాజ్యలక్ష్మి ప్రొడక్షన్సువారి 'రక్తసంబంధం'లో దేవిక

నేనూ - సినిమాలు

ఉన్నశిక్షితులలో, సినిమాలలో మనకు కనిపించే సంఘర్షణ వాస్తవికంగా ఉండటం లేదంటూ చేసురాసిన దానిపై శ్రీ సి. ప్రసాద్ గారు విమర్శ చేశారు. ఈ సందర్భంలో ఒక విషయం స్పష్టంచేస్తే అపోహలకు తావుండదు. సినిమాలంటే నాకు ద్వేషంలేదు. చిత్ర నిర్మాతలలోనూ, సినిమా తారలలోనూ నాకు విరోధులులేరు. సినిమారంగంలో నేను జీవనోపాధి కల్పించుకోకపోయినా సినిమా కారులు నన్ను "బయటి" వాడిగా చూడరు. విడుదల అవుతున్న ప్రతి చిత్రమూ హిట్ కావాలనే నేను మనస్ఫూర్తిగా కోరుతాను. చిత్ర నిర్మాతలకూ ప్రతిబంధకాలు నాకు బాగా తెలుసు.

అయితే నేను అద్దంగా సినిమా రంగంలో ఉండే మనిషిలాగా ఆలోచించను. సినిమా వాతావరణమూ, సినిమా అవసరాలూ, నియమాలూ నన్ను "కండిషన్" చెయ్యవు. నాకొక సామాజికుడి దృష్టి ఉంది. సినిమా కళకూ, సినిమా పరిశ్రమకూ, సమాజానికి ఉండవలసిన సంబంధాలలోనూ, ఉంటున్న సంబంధాలలోనూ గల వ్యత్యాసం నాకు అనుక్షణమూ కనిపిస్తూ ఉంటుంది. దాన్ని వ్యక్తం చెయ్యటానికి ప్రయత్నిస్తాను. అంతేగాని సినిమా చిత్రాలన్నీ మార్చెయ్యటానికి నేనుఉద్యమం సాగించటంలేదు. అటువంటి ఉద్యమం ఏదన్నా వస్తే ప్రేక్షకుల పక్షంనుంచి రావాలి. లేదా నిర్మాతలపక్షంనుంచి వారాలి. "చిత్ర జగత్తు" పత్రికనుంచి రాదు.

"కులగోత్రాలు" చిత్రాన్ని నేను ఉదాహరణగా తీసుకున్నానుగాని దానిమీద "విమర్శకుపడలేదు". ఇది ఇటీవల విడుదలైన చిత్రం, బాగా నడిచిన చిత్రం. నాలాటి అభిరుచులగల వారు మెచ్చుకున్న చిత్రం. ఈ కారణాలచేత ఆ చిత్రాన్ని ఉదాహరణగా తీసుకున్నాను.

ప్రేమపెళ్ళిళ్ళు ఈనాడు కూడా ఉన్నాయంటున్నారు ప్రసాద్ గారు. పురాణకాలంనుంచి ప్రేమపెళ్ళిళ్ళు ఉండవచ్చు. కాని సామాజిక దృష్టితో చూస్తే ఇవి భవిష్యత్తుకు చెందినవిగాని వర్తమానానికి చెందినవికావు. ఈరోజు వచ్చినదాకా నీటిలోకి దిగనన్నట్టుగా, పెళ్ళిఅయితే కేవలగాని యువతీయువకులు స్నేహంగా ఉండరాదన్న నియమం ఉన్నంతకాలమూ సామూహికంగా ప్రేమపెళ్ళిళ్ళు నిషిద్ధాలేనని నేను అంటున్నాను. "కాలాతీత వ్యక్తులు" ఏసమాజంలో నైనా ఉంటారు. ఈ వ్యక్తులను గురించే చిత్రాలు తీస్తున్నామనుకోవటం లేదే కళలో ఉండదగిన సార్వజనీనత దెబ్బతినవచ్చు.

ఏ సామాజిక సమస్యా కాగితం మీద పరిష్కారం కాదు. ఇందుకు ఉదాహరణ ఇక్కడే ఇచ్చేస్తాను. సిద్ధాంతరీత్యా పెళ్లిలు చేయించే పెళ్లి శృంగారాన్ని (ప్రేమ పెళ్ళిళ్ళు) మంచివి గనక, పెళ్ళిగాని అవివాహితులతో మగపిల్లలు స్వేచ్ఛగా తిరిగి తేగాని ప్రేమ పెళ్ళిళ్ళు జరగవు గనక, "కుటుంబరావు ఆడపిల్లల్ని మగపిల్లల్ని విచ్చలవిడిగా తిరగనుంటున్నాడు!" అంటే అందులో అర్థం ఏమంటుంది?

మన సినిమా చిత్రాలలో ఉండే సంఘర్షణ సహజంగా ఉండాలన్నది సిద్ధాంతం. ఆ సిద్ధాంతం రెప్పుచాటు-తప్పని ఎవరన్నా రుజువు చేస్తే-నేను ఈ సిద్ధాంతం గురించి పునరాలోచించగలను. ఆ సిద్ధాంతం అమలు కావటం చాలా అవసరంగా ఉందని నే నను కుంటున్నాను. అ మలు అవుతూనే ఉన్నదని శ్రీ ప్రసాద్ గారంటున్నారు. ఇద్దరిలోనూ ఎవరో ఒకరు పొరపడి ఉండాలి. పొరపాటు నాదే అయినా భరవాలేదు — కాదు. మరి మంచిది; ఎంచేతనంటే మన సినిమాల్లో సంఘర్షణ చాలా వాస్తవంగా ఉంటున్నదని నేను!

ఇదే విధంగా కిందటివారం "చిత్ర జగత్తు"లో సినిమా ప్రపంచం అవాస్తవికంగా ఉందని రాశాను. అవాస్తవికంగా ఉండరాదన్న సిద్ధాంతాన్ని నటులు గురూ ఒప్పుకుంటే చాలు— అందులో నేను చెప్పిన ఉదాహరణలన్నీ తప్పయినా భరవాలేదు. "జనం చూసే నాలుగు డ్యూలివ్వాలిగనుక నుఫ ఆమాట అనటం అక్రమం", అని మాత్రం అనవద్దు. ఎందుకంటే, నాకు డబ్బులివ్వటంకూడా తెలుసు. నేను జన్మలిజం వదిలేసి సినిమాలు తీయటానికి పూనుకుంటే ఇలాటి చిత్రాలే తీయనని కూడా మాట ఇవ్వలేను. ఆ మాటకువస్తే జర్నలిజమును నేను అభ్యుదయపథంలో నూటిగా నడిపిస్తున్నానని కూడా చెప్పను. కాలానికీ కర్మానికీ కట్టుబడి అనే సాంస్కృతిక రంగాలలో పనిచేసే వాళ్లం రెప్పనిసరి అనుకూ, బుద్ధిపూర్వకంగానో, తెలియకనో అనే అవకతవకలు చేస్తాం. వీటిని సామాజికులు తెలియజెప్పవచ్చు. అందులో తప్పేమీలేదు. ముందే చెప్పినట్టు, ఉదాహరణలు, తప్పయినా సిద్ధాంతం సరిగా ఉంటే చాలు.

మన సాంస్కృతికి జీవితానికి మూలసూత్రాలే లేకుండా పోతున్నామని ఆందోళన చెందుతున్న వారిలో నేనొకణ్ణి. ఒక్కొక్కసారి నాలో ఆశావాదం బలిగా అనుగంటి పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నదా అని కూడా అనిపిస్తుంది. ఈ ఆందోళనే నన్ను రాయటానికి పురికొల్పుతుంది.

విమర్శించటంలో కూడా చాలా రకాలున్నాయి. సంగీత మంటేనే అసహ్యమైనవాడు సంగీతాన్ని విమర్శిస్తాడు. ఇది అన్యాయం. సాహిత్యం యొక్క భవిష్యత్తును గురించి ఆందోళన లేనివాడు దాన్ని ఉద్ధరించేవాడులాగా విమర్శిస్తాడు; ఇది అక్రమం. నేను సినిమా విమర్శకుడుగా ఈ రెండు తరగతుల కెంజికోరాను. నాకు సినిమా కళ అంటే అభిమానం; ప్రజాకళా వాదిని కావటం చేత ప్రజలకు సినిమాన్న సన్నిహితమైన కళలేదని ఏనాడో గుర్తించాను. సినిమా చిత్రాలను పాత్రికంగా ఆనందించటం కూడా నాకు చేరినవును. స్క్రిప్టు బాగున్నా (ఇల్లరికం, పెళ్లి కానుక) నటన బాగున్నా (మాఇంటి మహాలక్ష్మి)లో గుమ్మడి, జమున) హాస్యం బాగున్నా (గుండమ్మ కథ), డైలాగ్స్ బాగున్నా (పిలిచిన పలుకు) ఆ స్టిల్స్ రక్తి బాగున్నా (తిమ్మరుసు) నాకు ఆనందం కలుగుతుంది. శ్రీ ప్రసాద్ గారు గాని, ఇతరులుగాని నన్ను తప్పుగా పైకో ఎన్‌లైజు చెయ్యకుండా ఉండగలందులకు ("ఆటు వారికి [ముద్దీ మొదలైన భాందనులకు] ఇటు వీరికి [కుటుంబరావు వంటి ఆధునికులకు] కూడా సినిమాల మీద ఈమాత్రమైన సానుభూతి ఉన్నట్టు కనపడదు") ఈ మాటలు చెప్పవలసివచ్చింది.

—కొడవటిగంటి కుటుంబరావు

జక్ సహకారంతో బిమల్ రాయ్ 'భారతం' వర్ణచిత్రం

జపాన్లో పేకియా కలని "మహాభారతం" వర్ణచిత్రంగా తీయడానికి చర్చకి - నిర్మాత శ్రీ బిమల్ రాయ్ నిశ్చయించారు.

ఇటీవల లాంగ్రోన్ ఫిలిం ఉత్సవాలకు బిమల్ రాయ్ వెళ్ళినప్పుడు యీ భావం ఆయనకు తట్టింది. భారత-జపాన్లో పేకియాలు సంయుక్తంగా ఒక చిత్రం తీయాలన్న సూచనను మొట్టమొదట అక్కడే జపాన్ పేకియా ఫిలిం ఎక్స్‌పోర్ట్ డైరెక్టర్ జనరల్ కిచిబీక్ చేశా.

అయితే యిందుకు జానపద చిత్రాలను తీయడంలోనూ, టిక్ ఫోటోగ్రాఫ్‌లోనూ ఆరితేరినజక్ ఫిలింవర్క్సువారు చేయవలసిన సహకారాన్ని పొందినప్పుడే మహాభారత చిత్రాన్ని జయప్రదంగా తీయడానికి వీలుకలుగుతుందని బిమల్ రాయ్ భావించుకూడా వచ్చారు.

ఇందుకు డైరెక్టర్ జేసన్ యిష్టపడినట్లు తెలుపుతూ కిచిబీక్ నుండి బిమల్ రాయ్‌కు కేబిల్ అందింది.

ఇంక యిప్పుడు "మహాభారతం" నిర్మాణానికి సంబంధించిన పనిని వెంటనే ప్రారంభించాలనిబిమల్ రాయ్ అనుకొంటున్నారు.

తన తాజా చిత్రమైన "ప్రేమపత్ర" నిర్మాణం పూర్తి అయి అక్టోబరు 12 వ తేదీన ఫిల్మ్ ఫేర్‌విడుదలకూడా అయింది. కాబట్టి బిమల్ రాయ్ "మహాభారతం" చిత్రనిర్మాణానికి సంబంధించిన పనికి పూనుకొన బోతున్నారు.

భారత-అమెరికా సంయుక్త చిత్రం

భారతీయ రచయిత శ్రీ ఆర్. కె. నారాయణ ఇంగ్లీషులో వ్రాసిన "గైడ్" అనే నవలను ఆధారం చేసుకొని ప్రముఖ సినీనటుడు, నిర్మాత అయిన శ్రీ దేవ్ ఆనంద్ అమెరికాతో కలసి చిత్రాన్ని నిర్మించుకున్నారు.

ఈ చిత్రాన్ని ఇంగ్లీషులోనూ హిందీలోనూ తీస్తారు. రెండు చిత్రాల్లోనూ దేవ్ ఆనంద్ నటిస్తాడు.

ఈ ఫిలిం నిర్మాణంలో న్యూయార్క్‌లోని స్ట్రాటన్ ప్రొడక్షన్స్‌వారు సహకరించుకున్నారు. చిత్ర నిర్మాణం వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభమవుతుంది. ఇంగ్లీషు చిత్ర నిర్మాణం ప్రారంభమైన 12 వారాల్లోనే పూర్తి కాగలదని అంటున్నారు.

ఇంగ్లీషు చిత్రానికి స్ట్రాటన్ ప్రొడక్షన్స్‌కు